ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 16, ఆగష్టు 2023 16 పేజీలు



సంక్షేమ పథకాల అమలులో అగ్రగామిగా ఖమ్మం జిల్లా

రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శం

శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశంలో గణనీయమైన అభివృద్ధి

# అన్ని రంగాల్లో.. అభివృద్ధి

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

సంక్షేమ పథకాల అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అలాగే సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పథకాల ప్రగతి నివేదికను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో జిల్లా పురోగతిని ప్రజలకు తెలియజేయడం తన కర్తవ్యం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మన జిల్లా విశిష్ట స్థానం కలిగి ఉందన్నారు. జమలాపురం కేశవరావు, హీరాలాల్ మోరియా, గెల్లా కేశవరావు లాంటి ప్రముఖులు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టారని గుర్తు చేశారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

### వైద్య శాఖ..

జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు అనుబంధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు పాత కలెక్టరేట్ భవన సముదాయం రోడ్లు భవనాల శాఖ కార్యాలయాల స్థలాలను అప్పగించగా, రూ.166 కోట్లతో మౌలిక వసతుల కల్పన, నూతన భవనాల నిర్మాణానికి పనులు చేపట్టామన్నారు. ఈ సంవత్సరం నుండే వంద సీట్లతో వైద్య కళాశాల తరగతులు ప్రారంభం కానున్నాయని వివరించారు. జిల్లాలోని సత్తుపల్లి, పాలేరులో నర్సింగ్ కళాశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు నూతనంగా తెలంగాణ రేడియో డయాగ్నస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో

2 లో..





వివరాలు లోపలి పేజీల్లో...

# భద్రాద్రి జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# డ్రెయిన్ లేకుండా రోడ్డేంది సామీ?

16 లో..

# దొరల చేతిలో బంధీఅయిన తెలంగాణను కాపాడుకుందాం

మధిర, ఆగస్టు15, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్వతంత్ర రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ మరోమారు దొరల చేతిలో బంధీగా మారిందని, వారినుండి విముక్తి చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని సిఎల్‌పి నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.



2వ పేజీలో...

-సంక్షేమం,అభివృద్ధి పేరుతో మోసగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

-ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించి సంపద, వనరులు ప్రజలకే చెందేలా చూస్తాం

-మధిరలో విలేకరులతో సిఎల్‌పినేత మల్లు భట్టివిక్రమార్క